TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 167 నెట్వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 13 మే 2026 వెల 4:00

# సీరియస్ వార్నింగ్ ఇచ్చిన సీఎం!

## ధాన్యం తరలింపులో జాప్యమా?

**హపదరాబాద్, మే 10 (నిజాయితి):**
రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని, రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా మిషన్ మోడ్‌లో సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.
ధాన్యం సేకరణలో జాప్యం జరిగితే జిల్లా కలెక్టర్లనే బాధ్యులను చేస్తామని, అవసరమైతే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, హమాలీల కొరత ఉండకూడదని, ధాన్యం లోడింగ్‌కు లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రవాణా శాఖను ఆదేశించారు. లారీల కొరత ఉంటే స్థానికంగా ట్రాక్టర్లను వినియోగించుకోవాలని సూచించారు.
వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
అకాల వర్షాల నుంచి రక్షణకు ప్రత్యేక వ్యవస్థ అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు.
ప్రతీ ×ఖ్గా సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. రైతులకు రశీదు అందేలా ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచాంరు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



3 లో

# నాగర్‌కర్నూల్‌జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

## తొలి విడుతలో 146 అక్రిడేషన్ కార్డులు జారీ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,

**నాగర్‌కర్నూల్, మే 12 (నిజాయితి):**
నాగర్‌కర్నూల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డీఎంఏసీ మొదటి సమావేశం లోకమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. 2026 – 2028 కాల వ్యవధికి సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈ సమావేశంలో పరిశీలన జరిపారు. 252 జీ.ఓ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన జిల్లాస్థాయి ప్రింట్ మీడియా స్టాపర్స్, ఎలక్ట్రానిక్ మీడియా చెందిన 146 దరఖాస్తులకు కమిటీ సభ్యులు ఆమోదం పలుకగా, కమిటీ ఛైర్ పర్సన్, కలెక్టర్ మంజూరు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు, అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ సజావుగా, పూర్తి పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. తదుపరి వచ్చే దరఖాస్తులను కూడా ఇదే తరహాలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరయ్యేలా చూడాలన్నారు. హోల్డ్ లో తిరస్కరించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు అందుకు గల కారణాలను డీపీఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. తొలి విడతలో మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డుల విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.




కమిటీ సభ్యులందరూ ఎలాంటి సమస్యలు లేవని అర్హులందరికే మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారులు కిరణ్ కుమార్, ఆర్టీసీ అధికారులు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, చంద్రశేఖర రావు, సురేష్ కుమార్, దస్తగిరి, ప్రదీప్ కుమార్, ముబీన్ అహ్మద్ ఖాన్, వెంకటస్వామి, శ్రీనివాసులు, నేతాజీ గౌడ్, పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో నకిలీ వైద్యులపై

## తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులు

**నాగర్‌కర్నూల్, మే 12 (నిజాయితి):**
నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో నకిలీ వైద్యులు మరియు అనధికార వైద్య సేవలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రత్యేక దాడులు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మే 12, 2026న నాగర్‌కర్నూల్ పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి గ్రామం, వనపర్తి జిల్లా బుద్దారం గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు.
ఈ తనిఖీలను డాక్టర్ కిరణ్ కుమార్ తోటవార్, డాక్టర్ సన్నీ డేవిస్ అయ్యల నిర్వహించారు. తనిఖీల్లో అనధికారంగా నడుస్తున్న పలు క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు గుర్తించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సుశ్మిత హెల్త్ క్లినిక్, రహీమ్ క్లినిక్, శ్రీ సాయి క్లినిక్, రోహిణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, శ్రీ దుర్గా క్లినిక్, లక్ష్మి క్లినిక్, అభిరామ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, రాఘవేంద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ తదితర కేంద్రాలు అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం



(TMPR Act), నేషనల్ మెడికల్ కమిషన్ (NMC) చట్టంలోని సెక్షన్లు 34, 54 ప్రకారం నకిలీ వైద్యులు మరియు అనధికార వైద్య సేవలు నిర్వహిస్తున్న వారిపై కఠిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తనిఖీ నివేదికలను సంబంధిత జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు (ఐవీఎూ), పోలీస్ శాఖ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు తదుపరి చర్యల కోసం పంపనున్నట్లు వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో నకిలీ వైద్యుల నిర్మూలన, నైతిక వైద్య విధానాల పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ కోసం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# దేశంలో డబుల్ టైం నీట్ పేపర్ లీక్. - ప్రమాదంలో వైద్య విద్యార్థుల భవిష్యత్తు.

## - టిపిసిసి మెడికల్ & హెల్త్ చైర్మన్ డాక్టర్ ఎం. రాజీవ్

**హైదరాబాద్, మే 12 (నిజాయితి):**
దేశంలో వైద్య విద్యపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వ్యవహరిస్తోందని టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం. రాజీవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ టైం నీట్ పేపర్ లీక్ అంటూ మంగళవారం ఓ ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. దేశవ్యాప్తంగా ఈసారి సుమారు 22 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారని, తెలంగాణ రాష్ట్రం నుంచే దాదాపు 70 వేల మంది విద్యార్థులు పరీక్ష రాశారని తెలిపారు. వైద్య విద్యలో ప్రవేశాల కోసం విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమవుతుంటే, పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం కనీస బాధ్యత కూడా



తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.
గతంలో కూడా నీట్ పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ, ఈసారైనా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని పారదర్శకంగా పరీక్ష నిర్వహిస్తారని విద్యార్థులు ఆశించారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేక పోయిందన్నారు.
దేశంలో వైద్య విద్య ప్రమాణాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని డాక్టర్ రాజీవ్ ఆందోళన వ్యక్తం చేశారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలను సడలిస్తూ, సరైన ప్రమాణాలు పాటించని మెడికల్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో వైద్య విద్య నాణ్యత దెబ్బతినడమే కాకుండా, భవిష్యత్తులో ప్రజల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.
తాజాగా వెలుగులోకి వచ్చిన నీట్ పేపర్ లీకేజ్ ఘటన దేశ విద్యా వ్యవస్థకే మచ్చగా మారిందని పేర్కొన్నారు. మొత్తం 180 ప్రశ్నల్లో 135 ప్రశ్నలు లీక్ కావడం అత్యంత ఆందోళనకరమని, పరీక్షల విశ్వసనీయత పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల నిజాయితీగా కష్టపడి చదివిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
నీట్ పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తోందని, కాబట్టి ఈ ఘటనపై పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందన మాత్రం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు.
విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, వారి భవిష్యత్తుతో ఇలా ఆటలాడటం క్షమించరాని చర్య అని డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణపై పూర్తి స్థాయి సంస్కరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

బుధవారం
మే 13, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కొల్లాపూర్‌లో బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి




**కొల్లాపూర్, మే 12 (నిజాయితి):** కొల్లాపూర్ పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, బాలింతల రవాణా కష్టాలు తీరనున్నాయి. వారి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ప్రారంభించారు.

పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం (బస్టాండ్) నుంచి రామాపురం శివారులో ఉన్న మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి వెళ్లేందుకు రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన మంత్రి.. ప్రత్యేక చొరవ తీసుకుని ఈ వాహనాన్ని సమకూర్చారు. హైదరాబాద్‌కు చెందిన 'గుడ్ యూనివర్స్' సామాజిక సేవా సంస్థ, 'ఆర్సేసియం' సంస్థల సహకారంతో ఈ పర్యావరణహిత వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పేద రోగులకు ఈ ఉచిత రవాణా సౌకర్యం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. సురక్షితమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన సేవా సంస్థలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అనుష్క, వంశీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు రాకుండా యుద్ధప్రాతిపదికన వరి కొనుగోలు ప్రక్రియ - జిల్లా కలెక్టర్

**వనపర్తి, మే 12 (నిజాయితి):**

- రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి మిల్లులకు తరలించేందుకు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళిక
- రైతులకు ఇబ్బందులు రాకుండా యుద్ధప్రాతిపదికన వరి కొనుగోలు ప్రక్రియ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన వడ్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తరలించేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.
- మంగళవారం ఉదయం మొక్క జొన్న, వరి కొనుగోలు పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు, ప్రధాన కార్యదర్శితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.
- ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, గోదాములు, ట్రాన్స్పోర్ట్, హమాలీల సమస్యలు జిల్లాస్థాయిలోనే కలెక్టర్లు పర్యవేక్షించి పరిష్కరించుకోవాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత కలక్టర్లదే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



ప్రతి రోజు 10 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి మిల్లులకు, గోదాములకు తరలించాలని ఆదేశించారు. సెక్టార్ వారిగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్న దానిప్రకారం స్వంత వాహనాలతో సహా వారు చెప్పిన అద్దె వాహనాలు అన్ని ధాన్యం తరలించేందుకు కేటాయించాల్సిందే అని తెలిపారు. ఒకవేళ ఒప్పందం ప్రకారం లారీలు పెట్టుకుంటే వెంటనే చీటింగ్ కేసు బుక్ చేయాలని, గత సీజన్ తో పాటు ఈ సీజన్ డబ్బులు సైతం ఇవ్వకుండా నిలుపుదల చేయాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు పనిచేస్తూ రవాణా వాహనాల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న లారీ అసోసియేషన్ లతో మాట్లాడి జిల్లాకు సంబంధించిన అన్ని లారీలు, డి.సి.యం. లు ధాన్యం తరలించేందుకు వినియోగించుకోవాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ గోదాములు ధాన్యం నిల్వలకు తీసుకోవాలని, గోదాములను గుర్తించి జాబితా ఇవ్వాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. గోదాములతో పాటు సీజ్ చేసిన రైస్ మిల్లులను ధాన్యం నిల్వ చేసేందుకు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులో లేదా గోదాములో డౌన్లోడ్ చేసుకోవాలని అవసరమైతే పోలీస్ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. అగ్రిమెంట్ చేసుకున్న అన్ని 53 మిల్లులకు ప్రతి రోజు వడ్లు పంపించి వెంటనే డౌన్లోడ్ జరిగేవిధంగా చూడాలన్నారు. అన్ని మిల్లుల వద్ద ప్రభుత్వ సిబ్బందిని పెట్టీ రోజువారీ వడ్లు డౌన్లోడ్ ప్రక్రియను పర్యవేక్షించి నివేదిక ఇచ్చేవిధంగా చూడాలని చెప్పారు. హమాలీల సమస్య లేకుండా చూడాలని లేబర్ కమిషనర్ ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం పెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు వచ్చిన మొత్తం ధాన్యం ఎంత ఈ రోజు కొనుగోలు చేసి తరలించిన ధాన్యం ఎంత అనే వివరాలు ప్రతి రోజు నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈరోజు నుండి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు రోజువారీ డేటాను మీడియాకు ఇవ్వాల్సిందిగా సూచించారు. రానున్న 15 రోజులు అదనపు కలెక్టర్ రెవెన్యూ తో సహా సివిల్ సప్లై, మార్కెటింగ్, వ్యవసాయ, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు అన్ని వడ్లు కొనుగోలు పైనే దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ వినోద్ కుమార్, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా సివిల్స్ పై అధికారి కాశీ విశ్వనాథ్, డి.ఎం. ఆంజనేయులు జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు కోపరేటివ్ అధికారి బి రాణి ట్రాన్స్పోర్ట్ అధికారి మానస మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**తెల్కపల్లి/నాగర్‌కర్నూల్, మే 12 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని పెద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం, తెల్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొనసాగుతున్న మక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. రైతులు పండించిన మొక్కజొన్న విక్రయానికి తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.

మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, కొనుగోలు కేంద్రానని తేమ శాతం నిర్ధారణ, తూకం విధానం, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

కొనుగోలు చేసిన మొక్కజొన్న గోదాముల్లో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

మద్దతు ధర ప్రకారం రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంకట్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘునాథ్ రావు , కోపరేటివ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# 108 సిబ్బంది సహాయంతో నార్మల్ డెలివరీ - మగ బిడ్డకు జన్మనిచ్చిన గుంటి కవిత

**తెల్కపల్లి, మే 12 (నిజాయితి):** తెలకపల్లి మండలం లోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుంటి కవిత (25) B/c w/o రాజు ఈరోజు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది కవితను తెల్లవారుజామున ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికంగా రావడంతో 108 అంబులెన్స్ టెక్నీషియన్ ప్రథమ చికిత్స అందించి. నార్మల్ డెలివరీ చేయగా కవిత మగ బిడ్డకు జన్మనిచ్చింది . తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు అంబులెన్స్ సిబ్బంది సూచించారు నర్సస్ డే సందర్భంగా మగ బిడ్డకు జన్మనివ్వటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు ఇందులో భాగంగా 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్ మరియు పైలట్ శేఖర్ పాల్గొన్నారు




# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సింగ్ అధికారులకు ఘనంగా సన్మానం

# ఆరోగ్య సేవలో నర్సులే వెన్నుముక

## సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్...




**నాగర్‌కర్నూల్, మే 12 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం పురస్కరించుకొని ఆసుపత్రి ఆవరణలో తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని సమావేశపు హాల్‌లో వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులు సూచించిన ఆరోగ్య సేవలు అందించుటలో ప్రధాన పాత్ర పోషిస్తున్న నర్సులే ఆసుపత్రికి వెన్నుముక లాంటి వారని ఆయన అభివర్ణించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినోత్సవాన్ని నర్సింగ్ దినోత్సవంగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని అన్నారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రారంభమై 4 సంవత్సరాలలో రోగి సేవలో గణనీయమైన ప్రగతి సాధించుటలో నర్సుల పాత్ర కీలకమని అన్నారు. క్లాస్మేట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నర్సింగ్ అధికారులను శలువాలతో ఘనంగా సన్మానించారు. క్లాస్మేట్ క్లబ్ ద్వారా 365 రోజులు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని విద్య, వైద్య, వైజ్ఞానిక, సామాజిక, ఆధ్యాత్మిక సేవలో ముందుంటున్నామని క్లాస్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్, నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, పేర్సి సుమన్, నాగవేణి, పద్మ, సునీత, తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు జానకి దేవి కార్యదర్శి ఎం.ఆనంద్, జోనల్ అధ్యక్షులు మన్మోహన్‌రెడ్డి, కెశవ్, రాజు, హరి, సాయి, హరికృష్ణ, మరియమ్మ, పుష్పలత, సరస్వతి, రూప, నిర్మల, సునిత, సువేద, పద్మ, కవిత క్లాస్మేట్ క్లబ్ సభ్యులు పోలా శ్రీనివాసులు, కే.పి.ప్రసాద్, చిగుళ్లపల్లి రమణ కుమార్, మల్లేష్, రామచంద్రయ్య, యాదగిరి, నర్సింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,



## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష సమావేశం, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు.

## కొల్లాపూర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు,

**మహబూబ్‌నగర్, మే 11 (నిజాయితి):** రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేస్తూ, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

మంగళవారం హైదరాబాద్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనాసుయ సీతక్క, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ,పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు లతో కలిసి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ అమరేందర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరయ్యారు. కొల్లాపూర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని నాగర్ కర్నూలు, వనపర్తి జిల్లాల్లో సోమవారం నిర్వహించిన వరి కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పలు అంశాల వారీగా కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న సమస్యలపై సమీక్ష నిర్వహించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వివరించారు.ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన సమస్యలు హమాలీలు, రవాణా సమస్యలను అధిగమించేలా మండల స్థాయిలో వాట్సాప్ గ్రూపులు నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆ గ్రూపుల్లో వచ్చే సమస్యల సమాచారం ఆధారంగా వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చేలా అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ,ఢఢ.. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమగ్ర వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరిస్తూ, జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని, జిల్లాలో రైతుల నుండి వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకున్నట్లు, జిల్లాలో ధాన్యం కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని గత పది రోజులుగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో పలు సమీక్షా సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు.

ఈ క్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డు ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి క్షేత్రస్థాయిలో తాను కూడా కలిసి పరిశీలించానని నేరుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రతి కొనుగోలుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి , కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఆ అధికారి పూర్తి బాధ్యత వహించి, ఆ సమస్యలను ఆ అధికారి స్థాయిలోనే పరిష్కరించేలా బాధ్యతలు అప్పగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులు మరియు గోదాములకు సమయానికి తరలించేందుకు అవసరమైన హమాలీలను సమకూర్చుడంతో పాటు రవాణా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా లారీలను ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం ప్రక్రియ, చెల్లింపుల వ్యవస్థ వంటి అంశాల్లోనూ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా వారి పంటకు తగిన మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసేలా జిల్లా స్థాయి నుండి అవసరమైన మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా 48 గంటల్లోనే బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నామని చెప్పారు.

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# అప్పు పుట్టదు, సర్కార్ పైసా విదిల్చదు
## వడ్డీలు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జీహెచ్ఎంసీ



**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ భారీగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని ప్రభుత్వమే భరించాలంటూ సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కమిటీ చేసిన సిఫార్సుకు ప్రభుత్వ మొండిచేయి చూపడం బల్దియాను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పులకు నెలవారీ కిస్తీలు చెల్లించడమే కష్టంగా ఉంది. జీహెచ్ఎంసీలో ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా సమస్యగా మారిందని, ఇక పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, పౌర సేవల సంగతేంటని జీహెచ్ఎంసీ భయపడిపోతోంది. ఎస్సార్డీపీ, ఎస్ఎన్డీపీ, సీఆర్?ఎంపీ : గత సర్కారు హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం పేరుతో పెద్దఎత్తున పైవంతెనలు, అండర్ పాస్‌లు నిర్మాణమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యకమం పేరుతో వరద నాలాలను నిర్మించారు. సీఆర్ఎంపీ (రహదారుల సమగ్ర నిర్వహణ కార్యక్రమం) పేరుతో ప్రధాన రహదారుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇలా ఈ మూడు కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ ఐదు సార్లు మొత్తం రూ.4,900 కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుంది. 2033 వరకు రుణాలకు ప్రతినెలా రూ.110 కోట్ల కిస్తీ చెల్లించాలి. గుత్తేదారులకు పెండింగు బిల్లులు ఇవ్వడం కోసం ఇటీవల మరో రూ.300 కోట్ల బ్యాంకు రుణం తీసుకుంది. దీంతో మొత్తం బల్దియా తలపై ప్రస్తుతం రూ.5,200 కోట్ల అప్పులున్నాయి. పన్ను ఎలా కడతారని అధికారుల సందేహం : హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్ల విభజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సీజీజీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నిపుణులతో కమిటీ నియమించింది. అప్పులను ప్రభుత్వం భరించాలని కమిటీ సిఫార్సు చేసింది. కానీ ఆ విజ్ఞప్తిని పట్టించుకునేవారే లేరు. హైదరాబాద్ లోని ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల పన్ను బకాయిలను చెల్లిస్తామని సర్కారు భరోసా ఇచ్చింది. కానీ ఆర్థిక ఇబ్బందుల్లో సంస్థలు ఎలా పన్ను కడతాయని అధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాదిలో రూ.3 వేల కోట్ల నిధులు విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా జీహెచ్ఎంసీకి వాటాగా అందాల్సిన స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జీ బకాయిలూ కొన్ని ఏళ్లుగా విడుదల కావట్లేదు. గత సంవత్సరం రూ.3 వేల కోట్ల నిధులను విడుదల చేయడంతో బల్దియా ఊపిరి పీల్చుకుంది. నెలల వ్యవధిలోనే సర్కారు మళ్లీ ఆ నిధులను వెనక్కి తీసుకుంది. ఎప్పుడు తిరిగిస్తుందనే హామీ కూడా ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. 2026-27 ఆర్థిక ఏడాది ప్రతిపాదనలపై చర్చ జరగలేదు : అప్పటి మేయర్? గద్వాల్? విజయలక్ష్మి గతంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం పద్ద ప్రతిపాదనలపై చర్చ జరగలేదు. దీంతో రూ.11.460 కోట్ల ముసాయిదా పద్దును పచ్చజెండా ఊపుతూ సంతకాలు చేశారు. త్వరలోనే ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి పద్దుపై చర్చ నిర్వహిస్తామని గతంలో అన్నారు. ఆ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని బల్దియా స్పష్టం చేసింది. కానీ పద్దుతో కాకుండా మరో 22 తిర్మానాలు సమావేశంలో ఆమోదముద్ర పొందాయి. గతంలో జీహెచ్?ఎంసీ వెబ్‌సైట్‌లో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాల అమలు, సంరక్షణ, నిర్వహణ సేవలందించే సంస్థల కోసం టెండరు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. మూడేళ్ల కాలపరిమితికి సేవలందించే సంస్థలను ఆహ్వానిస్తూ టెండరు పిలవాలని అప్పుడే నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఏదీ లేదు.

# నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి



**హైదరాబాద్, మే 12:** దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర మానవ వనరుల శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబ ంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం



**హైదరాబాద్, మే12 :** తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్) వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'దీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్..
## 1.8 కి.మీ, 6 లైన్లతో, ఈ ప్రాంతంలోనే

**హైదరాబాద్ :** మహా నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించింది. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఉత్తర తెలంగాణకు వెళ్లే వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు సికింద్రాబాద్ నుంచి రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తోంది. ఇక తెలుగు రాష్ట్రాల మధ్య కీలకమైన హైదరాబాద్ విజయవాడ హైవేపై ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. దాంతో పాటుగా కొత్త స్కైవాక్‌లు కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా.. హైదరాబాద్ నగరంలో మరో కొత్త ఫ్లైఓవర్‌ను వాహనదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఆల్విన్ కాలనీ నుంచి మియాపూర్ వరకు కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.530 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం తాజాగా పరిపాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో కూకట్‌పల్లి, మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఉపశమనం లభించనుంది. ఈ కొత్త ఫ్లైఓవర్‌ను అంజయ్య నగర్ మీదుగా నిర్మించనున్నారు.



దీని మొత్తం పొడవు 1.8 కిలోమీటర్లు కాగా.. 24 మీటర్ల వెడల్పుతో 6 లైన్ల మార్గంగా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.530 కోట్లలో.. కేవలం నిర్మాణ పనుల కోసమే రూ.330 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలిన రూ.200 కోట్లను నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం కోసం కేటాయించారు. పరిపాలన అనుమతులు రావడంతో జీహెచ్ఎంసీ అధికారులు త్వరలోనే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం గాజులరామారం, షాపూర్ నగర్, జీడిమెట్ల, చింతల్ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు మియాపూర్ లేదా పటాన్‌చెరు వెళ్లాలంటే బాలానగర్, వై జంక్షన్, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే.. జగద్గిరిగుట్ట మీదుగా వచ్చే వాహనాలు నేరుగా ఆల్విన్ కాలనీ చేరుకొని అక్కడి నుండి ఫ్లైఓవర్ ద్వారా మియాపూర్‌కు చేరుకోవచ్చు. దీనివల్ల ప్రధాన రహదారిపై రద్దీ తగ్గి, ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్, జేఎన్టీయూ జంక్షన్ల వద్ద ఉండే ట్రాఫిక్ తిప్పలకు ఈ వంతెన చెక్ పెట్టనుంది. జూన్‌లో పనులు ప్రారంభం కానుండగా.. త్వరలోనే వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి.

# ప్రత్యక్ష జనగణనకు ఒక్కో ఫ్యామిలీకి గంట సమయం ప్రతి కట్టడానికీ ప్రత్యేక నంబర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో జనాభా 3.86 కోట్ల వరకు ఉంటుందని జనాభా లెక్కల విభాగం ప్రాథమికంగా అంచనా వేసింది. దీన్నే ప్రాతిపదికగా తీసుకుని జనాభా లెక్కల సేకరణ మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ప్రత్యక్షంగా ఇంటింటి వివరాల నమోదు సోమవారం ప్రారంభమైంది. ఈ జనాభా లెక్కలు జూన్? 9వ తేదీ వరకు ప్రతి ఇల్లు, కట్టడం, వాటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు, సెల్ నంబరును గణకులు సేకరిస్తారు. దీనిలో భాగంగా మే 11 నుంచి మూడు రోజుల పాటు ప్రతి గణకుడు తనకు కేటాయించిన ప్రాంతమంతా తిరిగి ప్రతి కట్టడం గోడపై జనగణన నంబరు వేయాలి. మూడు రోజుల తర్వాత మళ్లీ ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. గత నెల 26 నుంచి ఈ నెల 10 వరకు స్వీయగణనకు కేంద్రం అవకాశం కల్పించింది. కానీ దీనిలో కేవలం 5.20 లక్షల కుటుంబాలే నమోదు చేసుకున్నాయి. విశేషమేంటంటే మే 10వ తేదీన ఒక్కరోజే 1.50 లక్షల కుటుంబాలు స్పందించి వివరాలు నమోదు చేశాయని జనాభా లెక్కల సేకరణ అధికారులు పేర్కొన్నారు. స్వీయగణనలో అంతంతమాత్రంగానే నమోదు : ఎంతో కీలకమైన జనాభా లెక్కల సేకరణలో స్వయంగా భాగస్వామ్యం పంచుకునేందుకు రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి తక్కువగానే కనిపించింది. రాష్ట్రంలో ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయగణన (వ్యక్తిగత నమోదు/ సెల్ఫ్ ఎన్యూమ రేషన్-ఎన్ఈ) ప్రక్రియ మే 10వ తేదీన ముగిసింది. అయితే ఈ నెల 9 వరకు 3.70 లక్షల కుటుంబాలు తమ వివరాలను సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, చివరి రోజు ముగిసేసరికి ఆ సంఖ్య 5.20 లక్షలకు చేరింది. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌హరియాణా, మధ్య ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ఇలా తదితర రాష్ట్రాల్లో ఎస్ఈలో 85 లక్షల కుటుంబాలు సొంతంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాయి. తెలంగాణ జనాభా సుమారు 3.60 కోట్లకు పైగా ఉంటుందని, దానిలో కుటుంబాల సంఖ్య 1.30 కోట్లని అనధికారిక అంచనా. వీరిలో పది శాతం కుటుంబాలైనా సొంతంగా వివరాలను నమోదు చేస్తాయని వేసిన అధికారుల అంచనాలు నెరవేరలేదు. ఎస్ఈ ప్రక్రియ స్వచ్ఛందమని ప్రకటించడంతో 97 శాతం మంది ఈ జనాభా లెక్కలను సీరియస్?గా తీసుకోలేదని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నా : తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు. వారిలో సగం వరకైనా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయకపోవడంపై కేంద్ర జనాభా లెక్కల విభాగం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక ఐటీ రంగ ఉద్యోగుల్లో ఎక్కువ శాతం మంది రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోకి వచ్చే హైదరాబాద్ నగర ప్రాంతాల్లోనే పని చేస్తున్నారు. కానీ ఈ రెండు జిల్లాల్లో 76 వేల మంది మాత్రమే ఆన్‌లైన్‌లో తమ కుటుంబ వివరాలను నమోదు చేశారు.

# 'అధికార అండతోనే కోదాడలో మున్సిపాలిటీ స్థలాల కబ్జా'

**కోదాడ, మే 12 :** అధికార పార్టీ నాయకుల అండతో మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్రమంగా కబ్జాలు చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, నిలువరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్ హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులో లక్షల రూపాయల విలువ చేసే మున్సిపాలిటీ స్థలంలో అధికార పార్టీ నాయకుడు ఏకంగా భారీ డబ్బా కొట్టును ఏర్పాటు చేసి వారం రోజులు అవుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే కమిషనర్ తాత్సారం చేస్తుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ఆ వార్డు ప్రజలు కమిషనర్, ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం



లేదని విమర్శించారు. దీంతో పాటు సూర్యాపేట వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో మట్టి పోసి ఆక్రమించుకుంటున్నారని ఈ అంశంలో జల వనరుల శాఖ అధికారులు గానీ, మున్సిపాలిటీ అధికారులకు గానీ చీమ కుట్టినట్టైనా లేదన్నారు. ఈ దురాక్రమణ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యంబాబు, కౌన్సిలర్ చీమ నరేశ్, సంపేట ఉపేందర్, ఇమ్రాన్ ఖాన్, చలిగంటి వెంకట్, మాదల ఉపేందర్, గొర్రె రాజేష్, చీమ శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.


# రైతు పండిస్తే.. లాభం మిల్లర్లకేనా



**బీబీనగర్, మే 12 :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని మగ్గంపల్లి, పెద్ద పలుగు తండా, చిన్న రావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా ధాన్యం రాశులు అలాగే ఉండిపోవడం, లారీలు రాకపోవడం, మిల్లర్లు ధాన్యం ఎత్తకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పక్షాన నిలవాల్సిన అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వర్షాల భయంతో రైతులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎ గ్రేడ్ గా ధృవీకరించిన ధాన్యాన్ని మిల్లర్లు బీ గ్రేడ్‌గా చూపిస్తూ ధరలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు తమకు వాపోయినట్లు పేర్కొన్నారు.

# నాపై నమోదైన కేసును కొట్టివేయండి

**హైదరాబాద్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 14న వెకేషన్ బెంచ్‌లో పిటిషన్? విచారణకు రానుంది. ఇరువైపులా కేసు నమోదు : బండి భగీరథ్ తన కుమార్తెను వేధిస్తున్నాడంటూ 17 సంవత్సరాల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్?లో ఈ నెల 8న కేసు నమోదైన సంగతి తెలిసిందే. మరోవైపు ఆ బాలిక, ఆమె తల్లి తనను నగదుకోసం బెదిరిస్తున్నారంటూ బండి భగీరథ్




ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8వ తేదీనే కరీంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కేసు ముందుకు : రాజకీయంగా దుమారం రేపిన కేసు దర్యాప్తు పురోగతిని సమీక్షించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. డీజీపీ సీవీ ఆనంద్‌ను పిలిపించి కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 8న బండి భగీరథ్?పై పోక్సో కేసు నమోదయిందని, ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో పోలీసులు నిమగ్నం కావడంతో దర్యాప్తు ఆలస్యమైందని డీజీపీ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కేసు దర్యాప్తులో అలసత్వం వహించకుండా, పారదర్శకంగా విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్?కు కేసు బాధ్యతలు అప్పగిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్? ఉత్తర్వులు జారీ చేశారు. మరోసారి విచారణ చేసి వాంగ్మూలం నమోదు : కేసు దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై డీసీపీ రితిరాజ్ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌తో పాటు ఆ సమయంలో వారితో ఉన్న ఇతరుల వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ఇవాళ బాలికను మరోసారి విచారించి వాంగ్మూలం నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేసు దర్యాప్తునకు కార్యాచరణ సిద్ధం చేశామన్న డీసీపీ, సాధ్యమైనంత త్వరగా కేసును పూర్తి చేస్తామని వెల్లడించారు.

బుధవారం, మే, 13, 2026
TGTEL/25/A3750 ...నిజమే...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## రాయలసీమను సీఎం చంద్రబాబు సస్యశ్యామలం చేశారు



**పశ్చిమగోదావరి జిల్లా, మే12 :** రాయలసీమను సీఎం చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ఏపీ మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ వ్యాఖ్యానించారు. రాయలసీమకు నేడు చంద్రబాబు వల్లే సాగునీరు వస్తోందని పేర్కొన్నారు. (మంగళవారం) పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి ఫరూక్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలోని కొండల చుట్టూ ఉన్న చెరువులన్నీ నింపి తెలుగు గంగ ద్వారా రైతులకు తమ ప్రభుత్వం సాగునీరు అందిస్తోందని తెలిపారు. గతంలో అనంతపురం జిల్లా దేశంలో వెనుకబడిన జిల్లాల్లో రెండోదిగా ఉండేదని మంత్రి చెప్పుకొచ్చారు. నేడు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అంతా సస్యశ్యామలమై జీడీపీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఏపీలో షాదీఖానాల ఏర్పాటుకు అంకురార్పణ చేసింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ప్రస్తావించారు. నేడు హజ్‌యాత్రకు రూ.లక్ష కేటాయించి ముస్లింలను సీఎం చంద్రబాబు గౌరవిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో తమను గెలిపించినందుకు ప్రజల రుణం తీర్చుకోలేమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## రాజధాని అమరావతిలో శరవేగంగా పనులు - ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు త్వరలోనే జీఏడీకి అప్పగిస్తాం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న ఆధునిక నివాస సముదాయాల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం రాజధాని అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్వార్టర్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. తాజాగా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు త్వరలోనే జీఏడీకి అప్పగిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అధికా రుల భవనాలు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి తెలిపారు. రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించిన మంత్రి నారాయణ, పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఇంటిరియర్ పనులతోపాటు మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశించారు. అంతేకాకుండా గ్రూప్-1, గ్రూప్-2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలోకి వచ్చాయన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులపై పక్క రాష్ట్రాల్లో మాట్లాడుకుంటున్నారన్నారు. 34525 ఎకరాలకు ప్లాట్స్ రైతులకు ఇచ్చామని తెలిపారు. కేవలం ఇక 674 మందికి మాత్రమే న్యాయపర చిక్కులు వల్ల రైతులకు ప్లాట్స్ ఇవ్వాల్సి ఉందని మంత్రి నారాయణ అన్నారు. కావాలని కొందరు అమరావతిపై రాజకీయ కుట్ర



చేస్తున్నారని ఆరోపించారు. భూములు మాత్రమే ఇచ్చాం, ప్రభుత్వం ప్లాట్స్ ఇవ్వలేదు అని ప్రచారం చేసే వాళ్లు నిజాలు తెలుసుకోవాలని మంత్రి హితవుపలికారు."అధికారులు, మంత్రుల కోసం చేపట్టిన క్వార్యర్స్? నిర్మాణ పనులను జీఏడీకి అప్పగిస్తాం. బంగ్లాల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయి. సంబంధిత కాంట్రక్టు సంస్థలు మిగిలిన ఇంటిరియర్? పనులను వేగంగా పూర్తి చేయాలి. గ్రూప్-1, గ్రూప్-2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలోకి వచ్చాయి. పక్క రాష్ట్రాల వారు కూడా అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులపై మాట్లాడుకుంటున్నారు. కొందరు కావాలనే అమరావతిపై రాజకీయ కుట్ర చేస్తున్నారు." - నారాయణ, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి12 టవర్లలో 288 క్వార్టర్లు : అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 12 టవర్లలో 288 ఆధునిక ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. వీటిని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. క్లబ్ హౌస్, ఆసుపత్రి, స్విమ్మింగ్ పూల్, భద్రతా వ్యవస్థలు, సౌరశక్తి వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, మురుగునీటి శుద్ధి వంటి సదుపాయాలు కల్పించనున్నారు.రూ.524.70 కోట్ల నిధుల మంజూరు : రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం దాదాపు రూ.524.70 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పెండింగ్‌లో ఉన్న అంతర్గత విద్యుత్ పనులు, లిఫ్టులు, ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌లు, ప్లంబింగ్, ల్యాండ్‌స్కేపింగ్ తదితర పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరిశీలన : గతంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నిర్మాణ పనులను పరిశీలించారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకొని భవనాలను దీర్ఘకాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని సూచించారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ నివాస సముదాయాలు మంత్రుల క్వార్టర్స్‌తో పాటే ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ యూజెస్ వంటి అన్ని వసతులు ఉండేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసం, రాజ్ భవసన్‌లు కృష్ణా నది వెంబడి ఉంటాయన్నారు.

## గుంటూరు రైల్వే గేట్ సమీపంలో కలకలం - దోపిడీ దొంగలపై జీఆర్పీ పోలీసుల కాల్పులు

**గుంటూరు జిల్లా:** పొన్నూరు రైల్వే స్టేషన్ సమీపంలో తెల్లవారుజామున ఉద్రిక్తత చోటు చేసుకుంది. రైళ్లలో దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకునే క్రమంలో జీఆర్పీ పోలీసులు జరిపిన కాల్పులు కలకలం రేపాయి. గుంటూరు, విజయవాడ డివిజన్ల పరిధిలో ఇటీవల సిగ్నల్ వ్యవస్థను టాంపరింగ్ చేసి, రైళ్లను ఆపి దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో రైల్వే పోలీసులు నిఘా తీవ్రం చేశారు.దోపిడీ దొంగల ముఠా పై జీఆర్పీ పోలీసుల కాల్పులు జరిపిన ఘటన గుంటూరు జిల్లాలో జరిగింది. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో పొన్నూరు మండలం నిడుబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆలూరు గేట్ వద్ద నరసరావుపేట రైల్వే ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళు గస్తీ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు .ఆత్మరక్షణ కోసం కాల్పులు: నిందితుల వద్ద వైర్లు కత్తిరించే పరికరాలు ఉండటాన్ని గమనించిన పోలీసులు వారిని పట్టుకోవడానికి



ప్రయత్నించారు. అయితే ఆ దుండగులు లొంగిపోకుండా పోలీసులపైకి రాళ్లు రువ్వుతూ దాడికి తెగబడ్డారు. అప్రమత్తమైన పోలీసులు ఆత్మరక్షణ కోసం వారిపైకి కాల్పులు జరిపారు.దీంతో వారు అక్కడి నుంచి పారిపోయారు. మంగళవారం తెల్లవారుజామున దాదాపు 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇటీవల గుంటూరు, విజయవాడ డివిజన్ల పరిధిలో సిగ్నల్ టాంపరింగ్ చేసి దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. దీంతో జీఆర్పీ పోలీసులు రాత్రి పూట తనిఖీలు నిర్వహిస్తున్నారు. నరసరావుపేట రైల్వే పోలీసు ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు తనిఖీ బృందంలో ఉన్నారు.సమీపంలోని పొలాల వైపు దుండగులు పరారు: ఘటనపై సమాచారం అందుకున్న పొన్నూరు పోలీసులు వెంటనే క్షేత్రస్థాయికి చేరుకుని విచారణ చేపట్టారు. మొత్తం 10 రౌండ్లు కాల్పులు జరిపినట్లు జీఆర్పీ డీఎస్పీ అక్కేశ్వరరావు తెలిపారు. పోలీసుల కాల్పులతో భయభ్రాంతలకు గురైన దుండగులు చీకట్లోకి సమీపంలోని పొలాల వైపు పరారైనట్లు చెప్పారు. దుండగులు వదిలివెళ్లిన వైర్ కట్టర్, టెస్టర్, ఒక జత గ్లౌజులు మొదలైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రైలు ప్రయాణికుల భద్రత దృష్ట్యా రాత్రిపూట గస్తీని మరింత పెంచుతామని అధికారులు స్పష్టం చేశారు. "సిగ్నల్ టెంపరింగ్ చేస్తున్న వారిని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు గత కొద్ది రోజులుగా గుంటూరు రైల్వే సబ్? డివిజన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తున్నాం. రైళ్లలో దోపిడీల నియంత్రణ కోసం గస్తీ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున దాదాపు 3 గంటల సమయంలో ట్రాక్ వెంట కట్టర్లు పట్టుకుని ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. వారిని పట్టుకునే యత్నం చేశాం. దుండగులు పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిపై మొత్తం 10 రౌండ్ల కాల్పులు జరిపాం. దుండగులు సమీపంలోని పొలాల వైపు పరారయ్యారు. రైల్వే ప్రయాణికులు, చుట్టూపక్కల గ్రామాల ప్రజలు మీకు ఎవరైనా అనుమానితులు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు." - అక్కేశ్వరరావు, జీఆర్పీ డీఎస్పీ

## కొత్త వాహనాల రిజిస్ట్రేషన్.. 24 గంటల్లోనే పూర్తి



**అమరావతి, మే 12:** ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రే షన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్రమే మిన హాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తం గా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

## రైతులకు అన్యాయం జరిగితే సహించబోం



**అమరావతి, మే 12 :** రొయ్యల ఫీడ్ ధరలను కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో చర్చించకుండా ధరలు పెంచడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. వనామీ ఫీడ్‌పై రూ.8, టైగర్ ఫీడ్‌పై రూ.10లు కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచాయని పేర్కొన్నారు. (మం గళవారం) అమరావతి వేదికగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. చట్టాన్ని పాటించాలని ఫీడ్ కంపెనీలను మంత్రి హెచ్చరించారు. పెంచిన ధరల అమలు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. ఫీడ్ ధరల పెంపు విషయంపై ~~~~ చట్టప్రకారం కమిటీలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించబోమని మందలించారు. ఆక్వా రైతుల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

## రాజధాని అమరావతిలో కిమ్స్ - భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు


**అమరావతి:** రాజధానిలో మరో ప్రముఖ వైద్యసంస్థ అడుగు పెట్టనుంది. వైద్య రంగంలో అత్యాధునిక సేవల ందిస్తూ ఖ్యాతి గడించిన కిమ్స్ ఇప్పుడు అమరావతిలోనూ అడుగు పెడుతోంది. 25 ఎకరాల్లో రూపుదిద్దుకోబోతున్న కిమ్స్ ఆస్పత్రి, విశ్వవిద్యాలయానికి సీఎం చంద్రబాబు ఈ నెల 13వ తేదీన భూమిపూజ చేయనున్నారు. ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి పనులు అమరావతిలో ప్రారంభం కాగా కిమ్స్ రాకతో వైద్యరంగం విస్తరణకు మరింత దోహదపడనుంది.నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం శరవేగంగా సాగుతున్న వేళ ప్రముఖ సంస్థలు అమరావతికి క్యూ కడుతున్నాయి. ప్రభుత్వ పరిపాలనా భవనాల నిర్మాణంతో పాటే జాతీయ స్థాయిలో పేరొందిన ప్రైవేటు ఆస్పత్రులు, హోటళ్ల నిర్మాణాలు జరగడం రాజధాని కీర్తిని మంరింత పెంచుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ వివిధ



ప్రాంతాల్లో ఆసుపత్రులు నిర్వహిస్తున్న కిమ్స్ గ్రూప్ అమరావతిలో వైద్య విశ్వవిద్యాలయంతో పాటు ఆసుపత్రి నిర్మించనుంది.మూడేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు: కిమ్స్ గ్రూప్‌నకు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు సమీపంలో సీఆర్డీఏ 25 ఎకరాలు కేటాయించింది. 23 ఎకరాల్లో కిమ్స్ బైసర్ స్కిల్ వర్శిటీ, 2 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మిస్తారు. ముందుగా 500 పడకలతో హాస్పిటల్ కట్టనున్నారు. స్కిల్ యూనివర్శిటిలో భాగంగా వైద్య కళాశాల ఏర్పాటు చేస్తారు. ఎంబీబీఎస్, నర్సింగ్‌తో పాటు అనుబంధ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణాల కోసం ఎకరాకు రూ.50 లక్షల చొప్పున చెల్లించిన కిమ్స్ సంస్థ ఈ మేరకు సీఆర్డీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు సీఎం చంద్రబాబు కిమ్స్ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. 2, 3 ఏళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేలా ప్రణాళికలు చేశారు.రాజధాని అభివృద్ధిలో వైద్య సంస్థలు కీలకం కానున్నాయి. అమరావతిలో ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ చేసి పనులు కూడా మొదలుపెట్టారు. ఇప్పుడు విజయవాడ బైపాస్‌కు, జాతీయ రహదారికి సమీపంలోనే ప్రతిష్టాత్మక కిమ్స్ రావడం వైద్య రంగ విస్తరణకు దోహదం కానుంది. తద్వారా రాజధాని ప్రాంతవాసులు, చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి."మాకు అమరావతిలో ప్రభుత్వం, సీఆర్డీఏ తరపు నుంచి 25 ఎకరాలు భూమి కేటాయించబడింది. అందులో 23 ఎకరాలు బైసర్ స్కిల్ యూనివర్శిటీకి, 2 ఎకరాలు హాస్పిటల్?కి కేటాయించారు. బైసర్ కాలేజీలో 1000 పడకల హాస్పిటల్ ఇంక పలు రకాల కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా అమరావతి ప్రజలు ఎక్కడికి వెళ్లకుండా మంచి సౌకర్యం కలిగింది." - సురేశ్, కిమ్స్ ఆస్పత్రి ప్రాజెక్ట్స్ డైరెక్టర్

## అనాథ శరణాలయమే ప్రతిభాపాటవానికి వేదిక

**పల్నాడు జిల్లా :** ఆలనా పాలనా చూడటానికి అమ్మలేదు! ఆటపాటలు నేర్పించటానికి నాన్న అందుబాటులో లేడు. ఆశ్రయం కల్పించిన అనాథ శరణాలయమే ఆ బాలిక ప్రతిభాపాటవానికి వేదికైంది. ఆన్‌లైన్‌లో కీబోర్డు సాధన చేసి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సంపాదించింది. క్రీడల్లోనూ రాణిస్తోంది జ్యోతి సహారిక.ప్రతిభకు పేదరికం అడ్డుకాదనేందుకు నిదర్శనమే కీ బోర్డు మీద చక్కగా సరిగమలు పలికిస్తున్న జ్యోతి సహారిక. పల్నాడు జిల్లా ధరణికోటకు చెందిన జ్యోతి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది. తండ్రి అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. అందరూ ఉన్న అనాథలలా మిగిలారు జ్యోతి, ఆమె చెల్లి. ఇక




బంధువులే ఇద్దరినీ బ్రాహ్మణకోడూరులోని చైల్డ్ అనాథ శరణాలయంలో చేర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న జ్యోతి చదువుతోపాటు సంగీతంపై ఆసక్తి చూపేది.సంగీత బృంద ప్రదర్శనలో సత్తా : అనాథ శరణాలయం నిర్వాహకులు జ్యోతి ఉత్సాహాన్ని గుర్తించి ప్రోత్సహించారు. ఆన్‌లై న్‌లో శిక్షణ ఇప్పించారు. అలా నిరంతర సాధన చేసిన జ్యోతి, ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరా బాద్‌లో నిర్వహించిన సంగీత బృంద ప్రదర్శనలో సత్తాచాటింది. గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన టీంలో నిలిచింది. ఇటీవల విజయవాడ హాలోల్ సంగీత పాఠశా లలో నిర్వహించిన అచీవర్స్ మీట్‌లో జ్యోతికి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు." సాయంత్రం పాఠశాల నుంచి వచ్చాక కీబోర్డు సంగీతం గురించి ఆన్‌లైన్‌లో క్లాసులు వింటాను. అలాగే ప్రతిరోజు గంటసేపు ప్రాక్టీస్ చేస్తాను. చదువుపై కూడా ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నాను. కీ బోర్డుతో పాటు, క్రీడల్లోనూ రాణిస్తున్నాను. బేస్ బాల్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పతకాలు సాధించి, జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాను.సంగీతంలోనే కాదు క్రీడల్లోనూ జ్యోతి సత్తా చాటుతోంది. ఇప్పటికే పలు జిల్లా, రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో పతకాలు సాధించింది. ఈ నెల 5 నుంచి 7వరకూ కర్నూలు కేంద్రంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ టోర్నీలో ఉత్తమ ప్రతిభ చూపింది.

## టెన్త్‌లో ఉత్తమ మార్కులు.. గురుకుల విద్యార్థులకు మంత్రి సవిత సత్కారం



**విజయవాడ, మే 12:** టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులను మంత్రి సవిత సత్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమోంటోలను అందజేశారు. టెన్త్ క్లాస్‌లో ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థిని, నంద్యాలకు చెందిన సాయి శ్రీ 596 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అంతా బీసీ సంక్షేమ స్కూల్స్‌వైపే చూడ్డానికి కారణం ప్రిన్సిపాల్స్, సెక్రటరీస్, డైరెక్టర్లు అని అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు నిరూపించారన్నారు. వేదిక మీద చాలామంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నవారే ఉన్నారన్నారు. 'తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి.. మీ బిడ్డలను బీసీ సంక్షేమ స్కూల్స్‌కు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు' అని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చాయని తెలిపారు

# తొలి వ్యక్తిగా 'మామ' రికార్డు- అసోం సీఎం కుర్చీ మళ్లీ హిమంతకే ఎందుకు దక్కింది బీజేపీ ప్లాన్ ఏంటి

**అసోం :** హిమంత బిశ్వ శర్మ రెండోసారి అసోం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రితో కలిపి కేవలం నలుగురు మంత్రులే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ చిన్న క్యాబినెట్‌లో బీజేపీతో పాటు దాని మిత్రపక్షాలైన అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్)లకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించారు. మిగిలిన మంత్రి పదవులను రాబోయే రోజుల్లో దశలవారీగా భర్తీ చేయనున్నారు. గువాహటిలో జరిగిన ఈ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర కీలక నాయకులు పాల్గొన్నారు. హిమంత బిశ్వ శర్మ మళ్లీ సీఎంగా నియమితులు కావడానికి దోహదపడిన కీలక అంశాలేమిటి తొలి ఐదేళ్ల పాలనలో అసోం రూపురేఖలను మార్చేలా ఆయన ఏమేం చేశారు మహిళలు, స్థానిక మూలవాసులలో హిమంతకు ఇంతటి ప్రజాదరణ ఎలా వచ్చింది రాష్ట్రంలోనే తొలిసారిగా బీజేపీ సొంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేయగలిగింది ఈ కథనంలో తెలుసుకుందాం.బీజేపీ హ్యాట్రిక్ - 82 సీట్లతో ధమాకా2026 అసోం అసెంబ్లీ




ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి చారిత్రక విజయాన్ని సాధించింది. మొత్తం 126 స్థానాలకుగానూ ఈ కూటమి 102 స్థానాలను కైవసం చేసుకుంది. వీటిలో 82 సీట్లను ఒక్క బీజేపీయే గెల్చుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 64. దీన్ని కమలదళం ఒంటరిగానే సాధించడం విశేషం. దీంతో రాబోయే ఐదేళ్లు ప్రాంతీయ పార్టీలపై ఆధార పడాల్సిన అవసరం లేకుండా బీజేపీ పూర్తి ఆధిపత్యాన్ని సాధించింది. బీజేపీ మిత్రపక్షాలైన అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్)లకు చెరో 10 సీట్లు వచ్చాయి. ఇక ప్రతిపక్షంలోని కాంగ్రెస్ 19 సీట్లు, ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ 2 సీట్లు, రైజోర్ దళ్ 2 సీట్లు, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 1 సీటును గెల్చుకున్నాయి. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరీ నుంచి రికార్డు స్థాయిలో ఆరోసారి విజయం సాధించారు. ఈ విజయంతో అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. 2016, 2021 ఎన్నికల తర్వాత ఇప్పుడు 2026లోనూ విజయం సాధించి, బీజేపీ రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. కాగా, ప్రతిపక్ష నాయకుడు గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్) జోర్హాట్ నియోజకవర్గంలో ఓటమి పాలయ్యారు.ఎన్‌డీఏ కూటమి లీడర్‌గా ఏకగ్రీవ ఎన్నికమే 10న గువాహటిలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలందరూ (82 మంది) సమావేశమై హిమంత బిశ్వ శర్మను తమ శాసనసభా పక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన ఏజీపీ, బీపీఎఫ్ ఎమ్మెల్యేలు కూడా ఆయనకే జై కొట్టారు. దీనితో ఆయన పూర్తి ఎన్‌డీఏ కూటమి లీడర్‌గా మారారు.పార్టీలో కానీ, కూటమిలో కానీ ఆయన నాయకత్వంపై ఎలాంటి వ్యతిరేకత రాలేదు. ఈ అధికారిక ఎన్నిక ముగిసిన వెంటనే, ఆయన గవర్నర్‌ను కలిసి ఎమ్మెల్యేల మద్దతు పత్రాన్ని సమర్పించి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి పొందారు. కాంగ్రెసేతర పార్టీ లేదా కూటమి తరఫున వరుసగా రెండోసారి సీఎం పీఠాన్ని అధిరోహించిన తొలి నేతగా హిమంత రికార్డును సాధించారు.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే ప్రభాకర్ ఏకగ్రీవం



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు.తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది. అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు.స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# గెస్ పేపర్‌ను రాజస్థాన్‌కు పంపిన కేరళ ఎంబీబీఎస్ విద్యార్థి



**జైపూర్:** నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ పరీక్షకు సంబంధించిన 100 ప్రశ్నలు ముందుగానే రిలీజ్ కావడం వల్ల ఆ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఇవాళ ఎన్‌టీఏ ప్రకటించింది. అయితే రాజస్థాన్‌లోని స్పెషల్ ఆపరేషన్ గ్రూపు పోలీసులు ఈ కేసులో కూపీ లాగారు. మే 3వ తేదీ పరీక్ష జరగడానికి ముందు కేరళలోని ఎంబీబీఎస్ విద్యార్థి ఒకరు గెస్ పేపర్‌ను రాజస్థాన్‌కు పంపినట్లు తేల్చారు. అయితే ఆ టెస్ట్ మెటీరియల్ లేదా గెస్ పేపర్‌లో ఉన్న ప్రశ్నలే నీట్ పరీక్షలో వచ్చినట్లు అనుమానిస్తున్నారు. రాజస్థాన్ ఎస్ఓజీ డీజీపీ ఆనంద్ కుమార్ శ్రీవాత్సవ దీని గురించి వివరణ ఇచ్చారు. గెస్ పేపర్ కేరళ నుంచి వచ్చినట్లు తేలిందన్నారు. కేరళలో మెడిసిన చదువుతున్న ఓ విద్యార్థి ఆ మెటీరియల్‌ను పంపినట్లు ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదన్నారు. ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. అయితే మెడికల్ విద్యార్థికి గెస్ పేపర్ ఎలా వచ్చిందన్న కోణంలో కూడా విచారణ చేపడుతున్నామన్నారు.గెస్ పేపర్‌ను రిలీజ్ చేసిన విద్యార్థి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. కానీ అతను రాజస్థాన్ రాష్ట్ర నివాసితుడు అని తెలిసింది. అయితే తాత్కాలికంగా డబ్బులు సంపాదించేందుకు ఆ గెస్ పేపర్‌ను తయారు చేశాడా లేదా అన్న కోణంలో విచారిస్తున్నారు. గెస్ పేపర్‌ను తయారు చేసి చీటింగ్ చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఏడీజీపీ విశాల్ భన్సల్ తెలిపారు. మే 3వ తేదీ పరీక్ష కన్నా ముందు సుమారు 400 ప్రశ్నలు సర్క్యులేట్ అయ్యాయి. ఇక బయోలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టుకు చెందిన ప్రశ్నలు దాదాపు ఒకేలా ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. దీన్ని క్రిమినల్ కోణంలో విచారిస్తున్న నేపథ్యంలో ఇంకా కేసును రిజిస్టర్ చేయలేదని భన్సల్ వెల్లడించారు. రాజస్థాన్‌లోని సికర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌కు కేరళ నుంచి మెటీరియల్ పంపినట్లు విచారణలో తేలిందన్నారు. ఇక అక్కడ నుంచి వాట్సాప్ ద్వారా ఆ ప్రశ్నలు వైరల్ అయ్యాయన్నారు.

# ముళ్లకంచెకు భయపడేది లేదు'- సరిహద్దుల్లో బంగాల్ బాబ్డ్‌వైర్‌పై స్పందించిన బంగ్లా

**న్యూఢిల్లీ, మే 13:** భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ నూత నంగా ఏర్పాటైన బంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై బంగ్లాదేశ్ స్పందించింది. ముళ్లకంచెకు బంగ్లాదేశ్ భయపడదని ఆ దేశ విదేశాంగ వ్యవహారాల సలహాదారు హుమ యున్ కబీర్ తెలిపారు. సరిహద్దు భద్రత విషయంలో భారత్ మరింత మానవీయ దృక్ప థంతో వ్యవహరించాలని సూచించారు. ఢాకా లో మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.బంగాల్ ప్రజలు, ప్రభుత్వం ముళ్ల కంచెకు భయపడదని హుమాయున్ కబీర్ తెలిపారు. దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైనప్పుడు భారత్‌తో చర్చలు జరుపుతామని తెలిపారు. తాము మాట్లాడాల్సిన అవసరం ఉన్న చోట తప్పకుండా మాట్లాడతామని అన్నారు. కొత్త బంగాల్ ప్రభుత్వ ఎన్నికల ప్రచార వ్యాఖ్యలు నిజంగా అమల్లోకి వస్తాయా లేదా అనేది గమనిస్తామని చెప్పారు. భారత్ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని తెలిపారు. తమ సంబంధాలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంతోనే ఉంటాయని పేర్కొన్నారు. భారత్- బంగ్లాదేశ్ మధ్య ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడాలంటే సరిహద్దు భద్రత విషయంలో



భారత్ మానవీయ దృక్పథాన్ని అవలంబించాలని కబీర్ సూచించారు. ఇప్పటికే కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, రెండు దేశాల నాయకత్వం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడంపై కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.సరిహద్దు భద్రతపై అధికారి కఠిన వైఖరిబంగాల్?లో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం సువేంద్ అధికారి నేతృత్వంలో సోమవారం తొలి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు కంచె నిర్మాణానికి అవసరమైన భూములన్నింటినీ బీఎస్?ఎఫ్?కు అప్పగిస్తామ ని పేర్కొంది. మరో 45రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపింది. సరిహద్దు కంచె నిర్మాణానికి అవసరమైన భూముల బదిలీని గత ప్రభుత్వం తృణమూల్ కాంగ్రెస్ ఉద్దేశపూర్వ కంగా ఆలస్యం చేసిందని బీజేపీ చాలా కాలంగా ఆరోపిస్తోంది. అయితే స్థానిక ప్రజల జీవనోపాధి, భూసంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని టీఎంసీ వాదిస్తూ వచ్చింది. అయితే బంగాల్ ఎన్నికల ప్రచార సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న భూములన్నింటినీ 45 రోజుల్లో బీఎస్?ఎఫ్?కు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. 850 మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, బంగాల్?కు బంగ్లాదేశ్?తో మొత్తం మొత్తం 4,097 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. అందులో ఇప్పటికే సుమారు 3,240 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం పూర్తయ్యింది. ఇంకా దాదాపు 850 కిలోమీటర్ల ప్రాంతంలో కంచె నిర్మాణం మిగిలి ఉండగా, అందులో 175 కిలోమీటర్లు క్లిష్ట భూభాగంగా గుర్తించారు.తొలి క్యాబినేట్ సమావేశంలో కంచె నిర్మాణం గురించే కాకుండా పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది సువేందు సర్కార్. కేంద్రం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకంలో తమ రాష్ట్రాన్ని చేరుస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 1నుంచి ఈ పథకాన్ని అలాగే రాష్ట్రంలో మహిళలకు జూన్ 1 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లను తమ రాష్ట్రంలో కూడా అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన జూన్ 2025 జనగణన సర్క్యులర్‌ను తక్షణమే అమలు చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇక బంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా మనోజ్ అగర్వాల్ నియమితులయ్యారు.

# సోనియాతో భేటీ కానున్న కేరళ నేతలు.. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై చర్చ

**న్యూఢిల్లీ, మే 13:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రెంట్ (యూడీఎఫ్)కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టారు. ఈ ఎన్నికల్లో యూడీఎఫ్‌కు ఓటరు స్పష్టమైన మేజార్టీ కట్టబెట్టాడు. ఈ ఎన్నికల ఫలితాలు వెలువడి వారం రోజులు దాటినా.. ముఖ్యమంత్రి ఎంపికపై ఆ పార్టీ అధిష్ఠానం ఒక నిర్ణయానికి రాలేదు. సీఎం అభ్యర్థి ఎంపిక కోసం తీవ్ర కసరత్తు జరుగుతుంది. సీఎంని ఎంపిక చేయడం కోసం మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీతో కేరళ మాజీ పీసీసీ నేతలు.. కె. సుధాకరన్, కె. మురళీధరన్, వి.ఎం. సుధీరన్, ముల్లపల్లి రామచంద్రన్ సమావేశం కానున్నారు.సీఎం రేసులో ఆ ముగ్గురు..కేరళ ముఖ్యమంత్రి పదవి రేసులో






కేసీ వేణుగోపాల్, వీడీ సతీశన్, రమేశ్ చెన్నితాల ఉన్నారు. ఈ రేసులో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు ముందు వరుసలో ఉంది. రాహుల్ గాంధీని ఆయన అత్యంత సన్నిహితుడిగా ఉండడమే కాకుండా.. ఈ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషించారు.వీడీ సతీశన్ సైతం ప్రతిపక్ష నేతగా ఉండి.. పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా శ్రమించారు. కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి తీసుకురావడంలో ఆయన ముఖ్య భూమిక పోషించారు.రమేశ్ చెన్నితాల పార్టీలో సీనియర్ నేత. క్లిష్ట సమయంలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన అన్ని తానై వ్యవహరించారు.తాజా అసెంబ్లీ ఎన్నికల్లో..ఈ ఎన్నికల్లో కేరళను పదేళ్ల పాలించిన ఎల్డీఎఫ్‌కు కేవలం 35 సీట్లకే పరిమితమైంది. బీజేపీ కేవలం మూడు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. యూడీఎఫ్ 102 స్థానాల్లో విజయ కేతనం ఎగరవేసింది.ఈ ఏడాది ఏప్రిల్‌లో..ఈ ఏడాది ఏప్రిల్‌లో దేశంలోని నాలుగు రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్‌తోపాటు ఒక కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీకి ఎన్నికల జరిగాయి. మే 4వ తేదీన ఆయా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దాంతో తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఇప్పటికే జరిగిపోయింది.అస్సాం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. పుదుచ్చేరి సీఎంగా ఎన్. రంగస్వామి బుధవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం కూడా ఖరారైంది. కానీ కేరళలో మాత్రం ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. సోనియాగాంధీతో ఈ రోజు జరుగనున్న ఈ భేటీతో సీఎం ఎవరనే దానిపై స్పష్టత వస్తుందని కేరళలోని కాంగ్రెస్ పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం దుకాణాలకు చెక్ పెట్టిన సీఎం విజయ్



**చెన్నై::** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్టాండ్‌లకు సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్య ంగా, ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ కూడా ఎక్స్ వేదికగా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం విజయ్‌ను అభినందించారు.ఆకాంక్షలను గౌరవిస్తూ, పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే సీఎం విజయ్ తీసుకున్న ఈ చర్య అభినందనీయమని కమల్ హాసన్ పేర్కొన్నారు. మద్యం విక్రయాలు ప్రభుత్వ ప్రధాన విధి కాకూడదని, మద్యం ప్రవాహాన్ని నియంత్రించే బాధ్యతను మాత్రం ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతానికి 717 దుకాణాలను మూసివేయడం ద్వారా శుభారంభం జరిగిందని, భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచుతూ సంపూర్ణ నియంత్రణ దిశగా అడుగులు వేయాలని కోరారు.

# మూడు రోజులు చైనాలో డొనాల్డ్ ట్రంప్ పర్యటన



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ () బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు చైనా లో పర్యటించనున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు ట్రంప్ ఆ దేశ పర్యటనకు వెళ్తున్నారు. ట్రంప్ తమ దేశ పర్యటనకు వస్తున్నారని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. దాదాపు తొమ్మిదేళ్ల అనంతరం ట్రంప్ అమెరికా అధ్యక్షుని హోదాలో చైనాకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ట్రంప్ చివరిసారిగా తన తొలి టర్మ్‌లో 2017లో అధ్యక్ష హోదాలో చైనాను సందర్శించారు. ఇరాన్‌తో యుద్ధం, హర్మూజ్ జలసంధి దిగ్బంధనం, ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి దారితీసిన పరిస్థితుల్లో ట్రంప్ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బుధవారం సాయంత్రానికల్లా ట్రంప్ బీజింగ్ చేరుకుంటారు.

# సనాతన ధర్మం ప్రజలను విభజిస్తుంది- దాన్ని నిర్మూలించాలి

**చెన్నై:** సనాతన ధర్మం ప్రజలను విభజిస్తోందని, దానిని కచ్చితంగా నిర్మూలించాలని డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మంగళవారం పేర్కొన్నారు. 2023 సెప్టెంబర్‌లో తాను చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలను మళ్లీ పునరుద్ఘాటించారు. తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా చేసిన తొలి ప్రసంగంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళ ప్రార్థనా గీతం 'తమిళ్ తాయ్? వాల్తు' ను పక్కన పెట్టే ఏ ప్రయత్నాన్ని ప్రతిపక్షం అనుమతించదు అని స్పష్టం చేశారు. గతంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని కచ్చితంగా నిర్మూలించాలని చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి. ఆ సమయంలో హిందూ అనుకూల సంస్థల నుంచి ఆయన



తీవ్ర విమర్శలను, కోర్టు కేసులను ఎదుర్కొన్నారు.ముందు రాష్ట్ర గీతం పాడాల్సిందే!ఇటీవల జరిగిన నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తమిళ రాష్ట్ర గీతాన్ని మొదటగా పాడలేదు. వరుసగా వందేమాతరం, జనగణమన, తమిళ్ తాయ్ వాల్తు పాడారు. దీనిపై ఉదయనిధి అభ్యంతరం వ్యక్తం చేశారు. 'మీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవంలో జరిగిన ఇలాంటి పొరపాటు మళ్లీ జరగడానికి మీరు (విజయ్) అనుమతించకూడదు. మేము అయితే అస్సలు అనుమతించేది లేదు. అసెంబ్లీలోనే కాదు, తమిళనాడులో జరిగే ఏ ప్రభుత్వ కార్యక్రమంలో నైనా తమిళ్ తాయ్ వాల్తుకే ఎప్పుడూ ప్రథమ స్థానం ఇవ్వాలి. ఈ విషయంలో ఎప్పుడూ రాజీ పడకుండా చూడాలని నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన హక్కులను, సంప్రదాయాలను కాపాడుకోవడంలో మనం అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర గీతాన్ని కాదని, ముందుగా జాతీయ గేయం, గీతం పాడడం వల్ల ప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తమయ్యాయి' అని ఉదయనిధి అన్నారు. 2023లో ఆనాటి తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి జాతీయ, రాష్ట్ర గీతాల ఆలాపన విషయంలో ప్రోటోకాల్ మార్చడానికి ప్రయత్నించారు. దానిని ఆనాటి డీఎంకే సర్కార్ ఏ విధంగా అడ్డుకుందో ఉదయనిధి స్టాలిన్ సభకు గుర్తు చేశారు. అలాగే ప్రస్తుత అసెంబ్లీలో ప్రతిపక్షాల పాత్రను వివరిస్తూ, ద్రవిడ దిగ్గజం, డీఎంకే వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురై చెప్పిన మాటలను ఉదయనిధి ఉటంకించారు. నడిపించేందుకు, ప్రతిపక్షం అనేది ఒక వాహనానికి ఉన్న బ్రేకులు లేదా ఎద్దుకు కళ్లెం లాంటిది' అని అభివర్ణించారు.

# అక్షర్ పటేల్ మైండ్ గేమ్



ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ మ్యాచ్ తర్వాత ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్‌లో మాట్లాడుతూ.. జట్టు విజయం వెనుక ఉన్న అసలు కారణాలను, తన వ్యూహాలను షేర్ చేసుకున్నాడు. ముఖ్యంగా మ్యాచ్ టర్నింగ్ పాయింట్ ఏది? తను ఎందుకు బౌలింగ్ చేయలేదు? అనే విషయాలపై క్లారిటీ ఇచ్చాడు.మ్యాచ్ టర్నింగ్ పాయింట్ ఏది?మ్యాచ్ ఫలితాన్ని మార్చేసిన క్షణం గురించి అక్షర్ మాట్లాడుతూ.. బౌలింగ్‌లో తొలి 3-4 ఓవర్లలో తాము 60 పరుగులు ఇచ్చేసినా, మిడిల్ ఓవర్లలో ముఖేష్ కుమార్, మాధవ్ తివారీ అద్భుతంగా బౌలింగ్ చేశారని గుర్తు చేశాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌ను ఆ స్పెల్ గుర్తు చేసిందని, అక్కడే మ్యాచ్ మలుపు తిరిగిందని చెప్పాడు. ఇక బ్యాటింగ్‌లో తనకి, డేవిడ్ మిల్లర్‌కు మధ్య కుదిరిన భాగస్వామ్యం ఇన్నింగ్స్‌ను నిలబెడితే, చివర్లో ఆశుతోష్ శర్మ, మాధవ్ తివారీ వంటి యంగ్ ప్లేయర్లు ఫినిషింగ్ టచ్ ఇచ్చారని కొనియాడాడు.ఎందుకు బౌలింగ్ చేయలేదు?

సాధారణంగా జట్టులో మెయిన్ స్పిన్నర్ అయిన అక్షర్ పటేల్, ఈ మ్యాచ్‌లో ఒక్క ఓవర్ కూడా వేయకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనిపై అక్షర్ స్పందిస్తూ.. "ఈ రోజు వికెట్ భిన్నంగా ఉంది. ఆకిబ్ నబీ బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి స్వింగ్ అవ్వడం గమనించాను. పిచ్ నుంచి పేసర్లకు మంచి సహకారం అందుతోంది. అందుకే స్పిన్నర్ల అవసరం లేదనిపించింది. మాధవ్, ఆకిబ్ బంతితో మ్యాజిక్ చేస్తుంటే, నా అవసరం ఏముంటుంది? అందుకే పేసర్లనే కొనసాగించాను" అని వివరించాడు. ఒకవేళ మాధవ్ తివారీ పరుగులు ఇచ్చి ఉంటే, అప్పుడు తాను బౌలింగ్‌కు వచ్చేవాడినని పేర్కొన్నాడు.యువ ఆటగాళ్లు ఒత్తిడిలో ఆడుతున్న తీరుపై అక్షర్ చాలా సంతోషం వ్యక్తం చేశాడు. "మా టీమ్ బెంచ్ స్ట్రెంత్ చాలా బలంగా ఉంది. ముఖ్యంగా యువ ఆటగాళ్లు కీలక సమయాల్లో చాలా బలంగా ఉంది. ముఖ్యంగా యువ బాధ్యత తీసుకుని ఆడుతుంటే ఒక కెప్టెన్‌గా నాకు చాలా ధైర్యం కలుగుతోంది. బ్యాటింగ్, ఫీల్డింగ్ లేదా మైదానంలో ఎనర్జీ.. ఇలా ప్రతి విషయంలోనూ కుర్రాళ్లు అదరగొడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ భవిష్యత్తు చాలా బాగుందని ఈ మ్యాచ్ నిరూపించింది" అని ధీమా వ్యక్తం చేశాడు.కలిసొచ్చిన అదృష్టంతన బ్యాటింగ్ ఫామ్ గురించి చెబుతూ.. తాను ఎప్పుడూ ఒకే రకమైన ప్రాసెస్ ఫాలో అవుతానని, అయితే ఈ రోజు అదృష్టం కూడా తోడైందని అక్షర్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. తనకు లభించిన లైఫ్ (డ్రాప్ క్యాచ్) వల్ల పరుగులు సాధించగలిగానని, గత మ్యాచ్‌లలో అవే క్యాచ్‌లుగా మారాయని చెప్పాడు. ఏదేమైనా టీమ్ అంతా కలిసికట్టుగా పోరాడటం వల్లే ఈ విజయం సాధ్యమైందని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# అదృష్టం అంటే ఇదే.. ఈ ఒక్క పనితో కోటీశ్వరులయ్యారు..



మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు ఉండాల్సిన ప్రధాన లక్షణం 'ఓపిక'. క్రమశిక్షణతో కూడిన దీర్ఘకాలిక పెట్టుబడి ఎంతటి సంపదను సృష్టిస్తుందో టాటా లార్జ్ క్యాప్ ఫండ్ నిరూపించింది. గత 28 ఏళ్లుగా ఈ ఫండ్ తన ఇన్వెస్టర్లకు కళ్లు చెదిరే లాభాలను అందిస్తూ కోటీశ్వరులను చేసింది.రూ. 1 లక్షకు రూ. 1.09 కోట్లు:టాటా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (కి చెందిన ఈ లార్జ్ క్యాప్ ఫండ్‌ను మే 7, 1998న ప్రారంభించారు. ఈ స్కీమ్ ప్రారంభమైనప్పుడు ఎవరైనా ఒక ఇన్వెస్టర్ రూ. 1 లక్షను ఒకేసారి పెట్టుబడిగా పెట్టి ఉంటే, నేడు దాని విలువ అక్షరాలా రూ. 1.09 కోట్లు. అంటే గత 28 ఏళ్లలో ఈ ఫండ్ వార్షికంగా 18.25% ) రాబడిని అందించింది.నెలకు రూ. 10 వేల సిప్ (ూ్ఞూ)తో రూ. 5.27 కోట్లు:అలాగే కేవలం లంప్‌సమ్ మాత్రమే కాదు, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఈ ఫండ్ అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ ఫండ్ ప్రారంభమైనప్పటి నుండి నెలకు రూ. 10,000 చొప్పున ఎవరైనా సిప్ చేస్తూ వచ్చి ఉంటే ఇప్పుడు ఆ మొత్తం విలువ రూ. 5.27 కోట్లుగా ఉండేది. గత 10 ఏళ్ల క్రితం నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించిన వారికి 12.11% వార్షిక రాబడితో ఇప్పుడు సుమారు రూ. 22.37 లక్షలు అందేవి. గత 7 ఏళ్ల క్రితం పెట్టుబడి మొదలుపెట్టిన వారికి 12.75% రాబడితో రూ. 13.12 లక్షలు సమకూరేవి.ఈ ఫండ్ పనితీరును పరిశీలించిన వాల్యూ రీసెర్చ్ దీనికి 4-స్టార్ రేటింగ్ ఇవ్వగా, మార్నింగ్ స్టార్ సంస్థ 3-స్టార్ రేటింగ్ ఇచ్చింది. లంప్ సమ్ పెట్టుబడి విధానానికి వస్తే టాటా లార్జ్ క్యాప్ ఫండ్ లాంచ్ అయినప్పుడు పదేళ్ల క్రితం ఇందులో రూ. 1 లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ. 3.17 లక్షలు (12.24% . అలాగే ఏడేళ్ల కిందట రూ.1 లక్ష ఇప్పుడు రూ. 2.34 లక్షలు (12.7% , అలాగే ఐదేళ్ల కిందట రూ. 1 లక్ష పెడితే ఇప్పుడు రూ. 1.78 లక్షలు అయింది.మార్కెట్లో టాప్ లార్జ్ -- టాటా లార్జ్ క్యాప్ ఫండ్ మాదిరిగానే గత 10 ఏళ్లలో మరికొన్ని ఫండ్స్ కూడా మెరుగైన ఫలితాలను ఇచ్చాయి:

-- నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్: 15.13% వార్షిక రాబడి.
-- ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ లార్జ్ క్యాప్ ఫండ్: 14.47% వార్షిక రాబడి.
-- పీజీఐఎం ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్: 10.56% వార్షిక రాబడి.

గమనిక: మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉ. పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

# ఐపీఎల్ హిస్టరీలో సరికొత్త రికార్డ్



ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు.చరిత్ర పుటల్లోకి యువ కిశోరం..ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ 4 సార్లు ఈ ఘనత సాధించి అగ్రస్థానంలో ఉండగా, ప్రియాన్ష్ 3 సార్లతో రెండో స్థానంలో నిలిచాడు.

తొలి బంతికే సిక్సర్: జైస్వాల్‌తో పోటీ..

మ్యాచ్ ఆరంభమైన మొదటి బంతికే సిక్సర్ కొట్టడం ప్రియాన్ష్‌కు ఇది కొత్తేమీ కాదు. 2025 సీజన్‌లో ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో తొలి బంతిని స్టాండ్స్‌కు పంపిన ఆర్య, ఇప్పుడు స్టార్క్ బౌలింగ్‌లోనూ అదే పునరావృతం చేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధికంగా 4 సార్లు సిక్సర్లు బాదిన రికార్డు యశస్వి జైస్వాల్ పేరిట ఉండగా, ప్రియాన్ష్ ఆర్య ఇప్పటికే 3 సార్లు ఈ ఫీట్ సాధించి అతనికి చేరువయ్యాడు.పంజాబ్ కింగ్స్ విజయకేతనం..

గత సీజన్‌లో పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లడంలో ప్రియాన్ష్ ఆర్య కీలక పాత్ర పోషించాడు. ఈ ఏడాది కూడా ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి అతను అందిస్తున్న ఆరంభాలు జట్టును పట్టికలో అగ్రస్థానానికి చేరుస్తున్నాయి. కేవలం వేగంగా ఆడటమే కాకుండా, నిలకడగా పరుగులు సాధిస్తూ పంజాబ్ కింగ్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ నిజం చేస్తున్నాడు.

# భారత్‌కు బంగారం ఎక్కడి నుండి వస్తుంది?



ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అస్థిరత దృష్ట్యా ప్రధాని నరేంద్ర మోదీ దేశప్రజలకు కీలక విన్నపం చేశారు. రాబోయే ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు ఆపాలని, పెట్రోల్-డీజిల్ ఆదా చేయాలని, సాధ్యమైనంత వరకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయాలని ఆయన కోరారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.భారత్‌లో బంగారం వినియోగం -- దిగుమతులు

ప్రపంచంలో చైనా తర్వాత బంగారాన్ని అత్యధికంగా కొనుగోలు చేసే దేశం భారత్. అయితే, మన దేశంలో బంగారం ఉత్పత్తి చాలా తక్కువ. అందుకే మనం దాదాపు 800 నుండి 900 టన్నుల వార్షిక అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతున్నాం. వాషింగ్ మెషీన్ గంటకు ఎన్ని యూనిట్ల కరెంటు వాడుతుందో తెలుసా?

భారత్‌కు బంగారం సరఫరా చేసే ప్రధాన దేశాలు:స్విట్జర్లాండ్: మన మొత్తం దిగుమతుల్లో 40% ఇక్కడి నుండే వస్తుంది.

యూఏఈ (ఖూజు): సుమారు 16% వాటా.

దక్షిణ ఆఫ్రికా: 10% బంగారం ఇక్కడి నుండి వస్తుంది.పెరూ: సుమారు 8% సరఫరా చేస్తుంది.మిగిలిన 26% హాంకాంగ్, ఇతర దేశాల నుండి దిగుమతి అవుతోంది.

భారతీయులు రోజుకు ఎంత బంగారం కొంటారు?'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' (ఔ+జ) నివేదిక ప్రకారం, భారత్‌లో ప్రతిరోజూ సగటున 2.2 టన్నుల బంగారం విక్రయం జరుగుతోంది. దీని విలువ సుమారు రూ. 2000 నుండి 2200 కోట్ల వరకు ఉంటుంది. 2024 గణాంకాల ప్రకారం.. మొత్తం 724 టన్నుల దిగుమతుల్లో 563 టన్నులు కేవలం ఆభరణాల రూపంలోనే అమ్ముడయ్యాయి. బంగారం కొనవద్దని ప్రధాని ఎందుకు కోరుతున్నారు?ఆర్థిక సంవత్సరం 2025-26 మొదటి 11 నెలల్లోనే భారత్ బంగారం దిగుమతి కోసం రూ. 6 లక్షల కోట్లు (వి69 బిలియన్లు) ఖర్చు చేసింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 29% ఎక్కువ. బంగారం కొనడానికి బిలియన్ల కొద్దీ డాలర్లు చెల్లించాల్సి రావడం వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గి, డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడుతుంది. భారీ దిగుమతుల వల్ల కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (జూుణ) పెరుగుతోంది. ప్రజలు బంగారంపై పెట్టే పెట్టుబడిని బ్యాంకులు, షేర్లు లేదా బాండ్లలో పెడితే, ఆ డబ్బు దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని భావిస్తున్నారు.

# ఆఫ్ఘాన్‌తో తలపడే భారత జట్టు ఇదే..



అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ, ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత బ్యాటింగ్ విభాగంలోని ప్రధాన ఆటగాళ్లను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించి ఒక టెస్ట్ మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరగనుంది. కాగా, ఈ మ్యాచ్‌కు సంబంధించిన భారత టెస్ట్ జట్టు వివరాలు లీక్ అయ్యాయి. ఇందులో గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్‌ను తప్పించినట్లు సమాచారం.బ్యాటింగ్ విభాగంలో మార్పులు ఉండవు..టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, బ్యాటింగ్ కోర్ గ్రూపులో సెలక్టర్లు ఎలాంటి మార్పులు చేయడం లేదు. గతంలో శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిస్తారని వార్తలు వచ్చినప్పటికీ, తాజా నివేదికల ప్రకారం గిల్ జట్టులో ఉండటమే కాకుండా జట్టును నడిపించే అవకాశం ఉంది. ఈ జట్టులో కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ వంటి అనుభజ్ఞులు ఉండనున్నారు. సాయి సుదర్శన్ ఔట్.. దేవదత్ పడిక్కల్ ఇన్..?గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ బి. సాయి సుదర్శన్ టెస్ట్ క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో (సగటు 27.4), అతని స్థానంలో కర్ణాటక బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. పడిక్కల్ డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.బుమ్రాకు విశ్రాంతి.. కొత్త బౌలర్లకు ఛాన్సజస్‌ప్రీత్ బుమ్రా గాయాల బెడద దృష్ట్యా, ఈ టెస్ట్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔుజ)లో విశ్రాంతినివ్వనున్నారు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణల ఎంపిక ఐపీఎల్ పనిభారంపై ఆధారపడి ఉంటుంది. రంజీ ట్రోఫీలో రాణించిన ఆకిబ్ నబీ వంటి కొత్త ముఖాలకు అవకాశం దక్కవచ్చు.ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడే భారత ప్రాబబుల్ టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్ (కీపర్), ధ్రువ్ జురెల్ (కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ, హర్ష్ దూబే, మహమ్మద్ షమీ, అన్షుల్ కాంబోజ్.

# దేశంలో అత్యధిక అప్పులున్న రాష్ట్రాలు..




భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై ఇటీవల ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ముఖ్యంగా తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఆ రాష్ట్ర అప్పుల భారంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ క్రమంలో దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలు ఏవి? ఏయే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

భారత రాష్ట్రాలలో తమిళనాడు అత్యధిక రుణ భారం గల రాష్ట్రం. అయితే, తమ ఆదాయానికి మించి అప్పులు చేసిన రాష్ట్రాలు కూడా జాబితలో ఉన్నాయి. ఒక రాష్ట్రం తన జీడీపీతో పోలిస్తే ఎంత అప్పు కలిగి ఉంది? అలాగే దాని నిష్పత్తి ఎంత అనే దాని ఆధారంగా రుణ తీవ్రతను లేదా ప్రమాదాన్ని లెక్కించవచ్చు.

అత్యధిక అప్పు ఉన్న టాప్ 10 రాష్ట్రాల తాజా గణంకాల ప్రకారం, రాష్ట్రాల వారీగా ఉన్న అప్పుల (రూపాయిల విలువలో) వివరాలు ఇలా ఉన్నాయి:తమిళనాడు: రూ. 9.6 లక్షల కోట్లు

ఉత్తరప్రదేశ్: రూ. 8.6 లక్షల కోట్లు
మహారాష్ట్ర: రూ. 8.1 లక్షల కోట్లు
కర్ణాటక: రూ. 7.3 లక్షల కోట్లు
పశ్చిమ బెంగాల్: రూ. 7.1 లక్షల కోట్లు
రాజస్థాన్: రూ. 6.4 లక్షల కోట్లు
ఆంధ్రప్రదేశ్: రూ. 5.6 లక్షల కోట్లు
మధ్యప్రదేశ్: రూ. 5.3 లక్షల కోట్లు
గుజరాత్: రూ. 4.9 లక్షల కోట్లు
కేరళ: రూ. 4.7 లక్షల కోట్లు

అప్పు ఎం జీఎస్డీపీ నిష్పత్తి అంటే ఏమిటి?

కేవలం అప్పు మొత్తాన్ని చూసి ఒక రాష్ట్రం ఆర్థికంగా ప్రమాదంలో ఉందని చెప్పలేము. ఆ రాష్ట్ర ఆదాయం (+ఆదాయానికి అప్పుకు ఉన్న నిష్పత్తి ఎంత? అనేదే అసలైన కొలమానం. ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఎక్కువ అప్పు చేసినా దానిని తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ నిష్పత్తి 30% కంటే తక్కువగా ఉంటే ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా ఉన్నట్లు భావిస్తారు.ఆందోళనకరంగా ఉన్న రాష్ట్రాలు:

అప్పు-జీఎస్డీపీ నిష్పత్తి ప్రకారం చూస్తే కొన్ని రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు చేసినట్లు తెలుస్తోంది. అందులో..

పశ్చిమ బెంగాల్, కేరళ: ఈ రెండు రాష్ట్రాల్లో అప్పుల నిష్పత్తి 30% కంటే ఎక్కువగా ఉంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్: ఈ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా అప్పుల భారంతో ఒత్తిడికి లోనవుతోంది.

మెరుగైన స్థితిలో ఉన్నవి:

మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఒడిశా వంటి రాష్ట్రాలు అప్పులు చేస్తున్నప్పటికీ, వాటి ఆదాయంతో పోలిస్తే అప్పుల నిష్పత్తి నియంత్రణలోనే ఉంది. కర్ణాటక కూడా ఈ విషయంలో స్థిరమైన ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోంది. అభివృద్ధి పనుల కోసం అప్పులు చేయడం సాధారణమే అయినా, అవి రాష్ట్ర ఆదాయానికి మించి ఉండకూడదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న అప్పుల భారం భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభావం చూపవచ్చు.

బుధవారం,
మే, 13, 2026
TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక





ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ తన క్రియేటర్ల కోసం తీసుకొచ్చిన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ఎంతో మందికి ఆదాయ మార్గంగా మారింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రెటీలకు ఈ ఇన్ స్టా గ్రామ్ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ కాసుల వర్షం కురిపిస్తోంది. ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అంటూ గ్లామరస్ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తూ రోజు రోజుకు తమ సబ్ స్క్రైబర్లను పెంచుకుంటున్నారు చాలా మంది సెలబ్రిటీలు. ఇప్పటికే బుల్లితెర సెలబ్రిటీలైన విష్ణు ప్రియ, అనన్య నాగళ్ల, అషు రెడ్డి ఇన్ స్టా గ్రామ్ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ స్టార్ట్ చేశారు. దెబ్బకు వీరి సబ్ స్క్రైబర్లు కూడా అమాంతం పెరిగిపోయారు. అయితే ఈ వ్యవహారంపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇన్ స్టా గ్రామ్ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ తీసుకున్న సెలబ్రిటీలపై భారీగా ట్రోలింగ్ జరుగుతోంది. ఎక్స్‌క్లూజివ్‌గా కొందరికే ఇలాంటి కంటెంట్ ఇస్తున్నామని సెలబ్రిటీలు కవర్ చేసుకుంటున్నా వీరిపై విమర్శల వర్షం కురుస్తూనే ఉంది. మరీ ముఖ్యంగా విష్ణుప్రియ షేర్ చేసిన ఫొటోలు, వీడియోలు అభ్యంతరకరంగా ఉండటంతో ఆమెపై కేసులు పెట్టే వరకు విషయం వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఎప్పుడైతే ఈ కేసు విషయం బయటకు వచ్చిందో విష్ణుప్రియ సబ్‌స్క్రైబర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. స్రి మీరెవరు అని అడగ్గా.. నేను విష్ణుప్రియ అంటుంది. నా కళ్లు నన్ను మోసం చేయవు, ఎందుకంటే ఈ అమ్మాయికి నేను ట్రూలీ సబ్‌స్క్రైబర్‌ని. 399 రూపాయలు కూడా కట్టాను. అక్కడ ఇలా ఉండదే' అంటూ టేస్టీ తేజ చెబుతాడు. దీంతో అక్కడే ఉన్న విష్ణుప్రియ బాగా సిగ్గుపడిపోతుంది. ఇక ఇదే కార్యక్రమానికి గెస్ట్ గా వచ్చిన ఆర్కే రోజా విష్ణుప్రియను చీరలో చూసిన జడ్జి ఆర్కే రోజా.. మీరెవరు అని అడుగుతుంది. నేను విష్ణుప్రియని అని చెప్పగా.. విష్ణుప్రియ చీరకట్టుకుని వచ్చిందేంటి? అని ఆశ్చర్యపోతుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమో నెట్టింట వైరల్ గా మారింది.

## నేను విష్ణుప్రియ సబ్‌స్క్రైబర్‌ని

విష్ణుప్రియ



## ఇప్పుడున్న హీరోలలో అతడు పిచ్చి పిచ్చిగా నచ్చేశాడు


జగపతి బాబు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒకప్పుడు తెలుగులో అగ్ర కథానాయకుడు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి క్రేజ్ సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస చిత్రాలతో అటు సహాయ నటుడిగా, ఇటు విలన్ పాత్రలతో దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలో గతంలో ఓ ఇంటర్వ్యూలో జగపతి బాబు చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ 'చిట్టిబాబు'గా, జగపతి బాబు 'ప్రెసిడెంట్ గారు' (ఫణింద్ర భూపతి) గా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఒక ఇంటర్వ్యూలో జగపతి బాబు రామ్ చరణ్ గురించి, వారి మధ్య ఉన్న కాంబినేషన్ సీన్స్ గురించి పలు విషయాలను పంచుకున్నారుఎక్కువ మంది చదివినవి : యూట్యూబ్ నుంచి 30 లక్షల సంపాదన.. అసలు విషయం చెప్పిన సీరియల్ నటి..రామ్ చరణ్ గురించి జగపతి బాబు మాట్లాడుతూ, చరణ్ ఒక కమర్షియల్ సూపర్ స్టార్ అయినప్పటికీ, ఈ సినిమాలో ఆయన బాడీ లాంగ్వేజ్, నటన చాలా సహజంగా ఉన్నాయని ప్రశంసించారు. సాధారణంగా ఒక స్టార్ హీరో తన ఇమేజ్ పక్కన పెట్టి ఇలాంటి పాత్ర చేయేప్పుకొచ్చారు. ముఖ్యంగా గ్రామీణ యువకుడిగా చరణ్ పలికించిన హావభావాలు అమోఘమని అన్నారు. సినిమాలో రామ్ చరణ్ (చిట్టిబాబు), ఆది పినిశెట్టి (కుమార్ బాబు) మధ్య వచ్చే సన్నివేశాలు తనకు వ్యక్తిగతంగా ఎంతో నచ్చాయని జగపతి బాబు తెలిపారు.: ఏంటీ సర్.. ఇలా మారిపోయారు.. ఫస్ట్ బ్లాక్ బస్టర్ హిట్.. కట్ చేస్తే.. ఆటో డ్రైవర్?గా పనిచేస్తున్న పాపులర్ నటుడు..తన పాత్ర గురించి చెబుతూ, సుకుమార్ ఒక పాత్రను డెవలప్ చేస్తారు , చేశారు. ప్రెసిడెంట్ పాత్రలో ఒక రకమైన గాంభీర్యం, సైలెంట్ క్రూరత్వం ఉండేలా ప్లాన్ చేశారని, అది ప్రేక్షకులకు బాగా నచ్చిందని చెప్పారు. సుకుమార్ తన దగ్గర నుండి సహజమైన నటనను ఎలా రాబట్టుకున్నారో కూడా ఆయన వివరించారు. 'రంగస్థలం' రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయి లాంటి సినిమా అని, ఆయన అద్భుతమైన నటన వల్లనే సినిమా అంతటి విజయం సాధించిందని జగపతి బాబు అన్నారు. ఈ పాత్ర కేవలం నటనకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక నటుడి వ్యక్తిగత పరిణతిని, అతను తన పాత్రలో ఎంతగా లీనమవుతాడనే దానికి నిదర్శనంగా నిలిచింది. లక్షలాది మంది ప్రేక్షకులు చిట్టిబాబు పాత్రను ఆదరించి, రామ్ చరణ్ నటనను మళ్ళీ మళ్ళీ ప్రశంసించడం ఈ పాత్ర సాధించిన విజయానికి నిదర్శనం.




## ఓరి దేవుడా.. హీరోగా వీడు దొరికాడేంట్రా బాబూ అనుకున్నా.

తెలుగు సినీ పరిశ్రమలో ఎస్.ఎస్. రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్ అంటే ఒక సంచలనం. వీరిద్దరి కలయికలో వచ్చిన 'స్టూడెంట్ నంబర్ 1', 'సింహాద్రి', 'యమదొంగ' ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన '===' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాయి. అయితే, వీరి ప్రయాణం ప్రారంభంలో రాజమౌళి గారికి ఎన్టీఆర్ మీద ఒక రకమైన అపనమ్మకం ఉండేదట. ఈ విషయాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు జక్కన్న. ఒక ఇంటర్వ్యూలో రాజమౌళి మాట్లాడుతూ, తన మొదటి సినిమా 'స్టూడెంట్ నంబర్ 1' ప్రారంభ సమయంలో ఎన్టీఆర్‌ను మొదటిసారి చూసినప్పుడు కలిగిన అనుభూతిని పంచుకున్నారు. డైరెక్టర్ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో ఈ ప్రాజెక్ట్ మొదలవుతున్నప్పుడు, ఎన్టీఆర్‌ను చూసి రాజమౌళి "ఓరి దేవుడా.. వీడు దొరికాడేంట్రా బాబూ" అని మనసులో అనుకున్నారట. అప్పట్లో ఎన్టీఆర్ కాస్త బొద్దుగా ఉండటం, మీసాలు సరిగ్గా రాకపోవడం, ఆయన నడక తీరు చూసి, తన మొదటి సినిమా ఇలాంటి హీరోతోనా అని మొదట్లో అనుకున్నానని.. కానీ తారక్ తన ఆలోచనలు అన్నింటిని తారుమారు చేశారని అన్నారు.సినిమా షూటింగ్ మొదలైన పది రోజుల్లోనే రాజమౌళి అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని.. ఎన్టీఆర్ లోని అద్భుతమైన నటన, ఏ విషయాన్నైనా ఇట్టే పట్టేసే నేర్పు, ఆయన డ్యాన్స్ చూసి ఆశ్చర్యపోయానని వెల్లడించారు. ఒక సాధారణ వ్యక్తిగా కనిపించిన ఎన్టీఆర్, కెమెరా ముందుకు వచ్చేసరికి ఒక గొప్ప నటుడిగా మారిపోవడం తనను మంత్రముగ్ధులను చేసిందని అన్నారు. అప్పటి నుండి వీరిద్దరి మధ్య ఒక బలమైన అనుబంధం ఏర్పడిందని తెలిపారు.

## 43 ఏళ్ల వయసులోనూ డబుల్ ఎనర్జీ..



సౌత్ ఇండియన్ క్వీన్ త్రిష కృష్ణన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఓ వీడియోలో ఆమె చేస్తున్న కఠినమైన వ్యాయామాలు చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. కేవలం అందం కోసమే కాకుండా, శరీర దృఢత్వం సమతుల్యత కోసం ఆమె చేస్తున్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.త్రిష వర్కవుట్ రొటీన్ త్రిష తన ఫిట్‌నెస్ కోసం ఎంచుకున్న వ్యాయామాలు శరీరంలోని ప్రతి కండరాన్ని ప్రభావితం చేస్తాయి. ఆమె ప్లానింగ్‌లో ఉన్న ప్రధాన అంశాలు ఇవే..కటిల్‌బెల్ స్క్వాట్ టు ఓవర్ హెడ్ ప్రెస్: లోతైన స్క్వాట్ నుండి మొదలుపెట్టి బరువును పైకి ఎత్తడం ద్వారా ఆమె తన కాళ్లు మరియు భుజాలను దృఢంగా మార్చుకుంటోంది.


బల్గేరియన్ స్ప్లిట్ స్క్వాట్స్: జుట్టు పక్కన పెట్టి ఏకాగ్రతతో చేసే ఈ వ్యాయామం ద్వారా శరీర సమతుల్యతను, కాళ్ల కండరాలను ఆమె మెరుగుపరుచుకుంటోంది.బోసు బాల్ పై శిక్షణ: గాలి నింపిన బంతిపై నిలబడి బరువులు ఎత్తడం సామాన్యమైన విషయం కాదు. దీనివల్ల ఆమెలో ఏకాగ్రత మరియు శరీర స్థిరత్వం అద్భుతంగా పెరుగుతున్నాయి.హెవీ లిఫ్టింగ్, బాక్సింగ్త్రిషకు బరువులు ఎత్తడం అంటే భయం లేదు. లోయర్ బ్యాక్ దెబ్బతినకుండా ఉండేలా ఆమె హెక్స్ బార్ డెడ్ లిఫ్ట్ చేస్తోంది. వర్కవుట్ చివరలో మరింత ఎనర్జీ కోసం బాక్సింగ్ సెషన్ నిర్వహిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి రిఫ్లెక్స్‌లను చురుగ్గా ఉంచడానికి ఎంతో తోడ్పడుతుంది. "ఒకప్పుడు నడక ఒక్కటే సరిపోతుందని అనుకున్నాను.. కానీ ఇప్పుడు వారాంతం కోసం ఇలా పవర్ అప్ అవుతున్నాను" అంటూ త్రిష తన వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది. సౌకర్యవంతమైన జోన్ నుండి బయటకు వచ్చి కష్టపడితేనే ఫలితం ఉంటుందని ఆమె నిరూపించింది. సినిమా తెరపై చీరకట్టులో మెరిసినా, జిమ్‌లో చెమట చిందిస్తున్నా.. త్రిషకు 43 ఏళ్లు అంటే అది కేవలం ఒక సంఖ్య మాత్రమే!

## 8 ఎపిసోడ్లతో ఓటీటీని షేక్ చేస్తోన్న క్రైమ్ థ్రిల్లర్..



గత వారం పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడం, మలయాళం తదితర భాషలకు చెందిన సినిమాలు, వెబ్ సిరీస్ లు ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేస్తున్నాయి. అయితే వీటితో పాటు వచ్చిన ఓ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ ఇప్పుడు ఓటీటీని షేక్ చేస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ సిరీస్ గురించే చర్చ జరుగుతోంది. ఎందుకంటే సినిమాల్లోనే కాదు ఓటీటీలో ఇలాంటి క్రైమ్ జోనర్ ఇప్పటివరకు రాలేదు. ఆద్యంతం ఆకట్టుకునే ఆసక్తికరమైన కథా కథనాలు, ఉత్కంఠ రేపే సన్నివేశాలు, ఊహించని ట్విస్టులు మొత్తానికి ఈ సిరీస్ లో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. అందుకే ఆడియెన్స్ హిందీలోనే కాదు తెలుగు, తమిళం తదితర భాషల్లోనూ టాప్ లేపుతోన్న ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ పేరు లుక్కే. పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల్లోని ర్యాప్ కల్చర్, డ్రగ్ సిండికేట్, రివేంజ్ ప్రధానాంశాలుగా ఈ సిరీస్ ను రూపొందించారు. కొందరు యువ కళాకారులు అనుకోకుండా నేర ప్రపంచంలో ఎలా చిక్కుకున్నారనేది ఇందులో ఆసక్తికరంగా చూపించారు. హిమాంక్ గౌర్ తెరకెక్కించిన ఈ సిరీస్ లో ర్యాపర్ కింగ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చారు. టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ రాశీ ఖన్నా మరో కీలక పాత్రలో మెరిసింది. అలాగే శివాంకిత్, లక్ష్య వీర్ శరణ్, పాలక్ తివారీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. మే 08న అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలోకి వచ్చిన ఈ వెబ్ సిరీస్ ఇప్పుడు టాప్ ట్రెండింగ్ లో దూసుకెళ్లిపోతోంది. ఈ సిరీస్ లో మొత్తం 8 ఎపిసోడ్స్ ఉన్నాయి. హిందీతో పాటు తెలుగు, తమిళం భాషల్లోనూ ఈ సిరీస్ అందుబాటులో ఉంది.

## ఇప్పుడు ఉన్న హీరోలలో అతడు చాలా స్పెషల్.



తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలుగా హీరోగా, సహాయ నటుడిగా రాణిస్తున్నారు శ్రీకాంత్. ఇప్పటికీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన ప్రస్తుత కెరీర్ దశను ఒక "బోనస్" గా తెలిపారు. "సెకండ్ ఇన్నింగ్స్" లో తాను టెన్షన్లు లేకుండా పనిచేయడాన్ని ఆస్వాదిస్తున్నానని, డబ్బు కంటే ఇదే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదివరకు హీరోగా ఉన్నదానికంటే ఇప్పుడు మరింత సంతృప్తిగా ఉన్నానని వెల్లడించారు. తన కుమారుడు రోషన్ కెరీర్ ను పర్యవేక్షిస్తూనే, తాను కూడా విభిన్నమైన కథాంశాలతో హీరోగా సినిమాలు చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ చరణ్ లోనూ ఉన్నాయని అన్నారు. చరణ్ చాలా మెచ్యూర్డ్, ఇంటెలిజెంట్ వ్యక్తి అని, డిగ్నిఫైడ్ గా ఉంటాడని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ వంటి భారీ విజయం సాధించి, అంతర్జాతీయ స్టార్ గా ఎదిగినా కూడా చరణ్ లో ఎలాంటి గర్వం లేదని, సెట్ లో చాలా సింపుల్ గా ఉంటాడని శ్రీకాంత్ వివరించారు. చిరంజీవి మాదిరిగానే చరణ్ కూడా అందరినీ దగ్గరకు తీసుకుని మాట్లాడుతూ, అన్నయ్య అని పిలుస్తూ ఎంతో గౌరవం ఇస్తాడని తెలిపారు. చరణ్ లోని డీసెంట్ స్వభావం, హుందాతనం తనకు బాగా నచ్చుతాయని చెప్పారు. వయసులో చిన్నవాడైనప్పటికీ, చాలా పరిణతి చెందిన వ్యక్తి అని అన్నారు.

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907